పి.యస్.ఆర్. కృష్ణ ప్రసాద్
రజిత ఎన్‌క్లేవ్ - 401,
5-5-23/21, సంగీత్‌నగర్,
కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500 072.
సెల్ : 8096008077
ఫోన్ : 040-23063114

For perusal
Secretary
Member/T
Member/F
Chairman

SP

DDIT

26/3

చీఫ్ జనరల్ మేనేజర్ (కమర్షియల్ & ఆర్.ఏ.సి.)
టి.యస్.యస్.పి.డి.సి.యల్. కార్పోరేట్ కార్యాలయము,
గ్రౌండ్ ఫ్లోర్, ప్రధాన కార్యాలయము,
2వ అంతస్తు, మింట్ కాంపౌండ్, హైదరాబాద్ - 500 063.

TSERC, HYDERABAD
INWARD
22 MAR 2016
No 424 Signature

అయ్యా!

గృహ వినియోగానికి వాడే విద్యుచ్ఛక్తి బిల్లులు తయారు చేయుటకు నాలుగు పట్టికలను సూచించిరి. ఇది ఆమోదయోగ్యము కాదు. ఒకే పట్టిక వుండవలెను. టెలిస్కోపిక్ విధానమును అనుసరించవలయును.

గత చరిత్రను గమనిస్తే, మద్రాసు రాష్ట్రములో మద్రాసు స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు వారు గృహ వినియోగమునకు విద్యుచ్ఛక్తి ఛార్జీలు క్రింది విధంగా వసూలు చేసేవారు.

1-100 యూనిట్లకు 5 అణాలు.

100కి పైగా మిగిలిన యూనిట్లకు 4 అణాలు.

వ్యవసాయానికి 1 యూనిట్‌కు అణాకాని.

ఈ పద్ధతి కొన్ని దశాబ్దాల తరబడి అనుసరించారు. తరువాత ఏ.పి.లో తక్కువ వినియోగించేవారికి తక్కువ ఛార్జీ, ఎక్కువ వినియోగించేవారికి ఎక్కువ ఛార్జీ చేయడం మొదలైంది. టెలిస్కోపిక్ విధానాన్ని అనుసరించారు. పశ్చిమ బెంగాల్‌లో నాన్ టెలిస్కోపిక్ విధానాన్ని ప్రారంభించారు. దీన్ని చూసి కొణిజేటి రోశయ్య గారు విద్యుత్ శాఖామాత్యులుగా వున్నప్పుడు 1990 దశకం ప్రారంభంలో టెలిస్కోపిక్ విధానాన్ని ఎత్తివేసి కాల్చుకున్న యూనిట్లు ఏ స్లాబ్‌లో వుంటే దానికి అనుగుణంగా మొత్తం యూనిట్లకు బిల్ చేయటం ప్రారంభించారు.

MEMBER (T) PESHI
No : 268
DATE : 24/3/16

MEMBER (F) PESHI
No : 279
DATE : 24/3/16

ఈ నాన్ టెలిస్కోపిక్ విధానము తప్పని, మరే డిపార్ట్‌మెంట్‌లోనూ లేదని వెంటనే యీ విధానాన్ని ఎత్తివేసి టెలిస్కోపిక్ విధానాన్ని అమలు చేయవలయునని ప్రజలు, పత్రికలు, టి.వీ.లు నాయకులు ప్రధానంగా సిహెచ్. విద్యాసాగర్ రావు గారు, ఎలక్ట్రానిక్ మీడియా సంవత్సరముల తరబడి కోరగా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గారు మరియు విద్యుత్ సంస్థాధిపతిగా (ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్) జంపాల పార్థసారధి గారు విన్నపాలను మన్నించి టెలిస్కోపిక్ విధానాన్ని పునరుద్ధరించిరి.

అయ్యా కిరణ్ కుమార్ రెడ్డి గారి కాలంలో విద్యుత్ ఛార్జీలను సవరించినపుడు ప్రతిపక్షాల కోరిక మేరకు 50 యూనిట్లకు ఛార్జి పెంచకుండా సహజంగా వుండవలసిన ఒక పట్టికకు బదులు రెండు పట్టికలు వచ్చినవి. తరువాత వచ్చిన ప్రభుత్వాలు వాటిని సవరించకపోగా ప్రస్తుతము నాలుగు పట్టికలను తయారు చేయటం టెలిస్కోపిక్ విధానాన్ని ప్రక్కన పెట్టటం చేస్తే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలి? ఎన్ని సంవత్సరాలు మళ్ళీ విన్నపాలు ఎవరికి చేసుకోవాలి?

CHAIRMAN PESHI
No : 324
DATE : 24/3/16

అయ్యా దయచేసి ఒకే పట్టికను ఏర్పాటు చేయమనండి. టెలిస్కోపిక్ విధానాన్ని పాటించమనండి. అన్ని వస్తువుల ధరలూ విపరీతంగా పెరిగినపుడు విద్యుత్ ఛార్జీలను పెంచటం తప్పుగాదు. అది ధర్మబద్ధంగా వుండాలేగాని "దొంగ దెబ్బ" అనే విమర్శకు ఆస్కారమివ్వగూడదు.

మేము సూచించే ఛార్జల పట్టికను గమనించండి. 4 పట్టికల వల్ల వచ్చే రాబడి యీ పట్టిక వల్ల వస్తుంది. టెలిస్కోపిక్ విధానంలోనూ వుంటుంది.

| | | |
|---|---|---|
| 1-100 యూనిట్లకు | రూ. | 2-00 |
| 101-200 యూనిట్లకు | రూ. | 4-00 |
| 201-300 యూనిట్లకు | రూ. | 6-00 |
| 301-400 యూనిట్లకు | రూ. | 8-00 |
| 400 యూనిట్లకు పైన | రూ. | 10-00 |

మరొక విధానము - మీరు కోరుతున్నట్లు ఎక్కువ మందికి మేలు చేద్దామని ఎక్కువ పట్టికలు ఏర్పాటు చేద్దామనుకుంటే ఒకే పట్టికలో క్రింది విధంగా పొందవచ్చు గమనించండి. మొదటి యూనిట్ 1-00 తో ప్రారంభిస్తే ఒక్కొక్క యూనిట్‌కు 2 పైసల చొప్పున పెంచుతూ పోతూ మీరు కోరిక అధిక ధర వచ్చినప్పుడు ఆపి పై యూనిట్లన్నిటికి ఆ ధర వర్తింపచేయవచ్చు. (ప్రారంభపు యూనిట్ ఛార్జీ మీ యిష్టము).

| | |
|---|---|
| 1వ యూనిట్ | 1-00 |
| 2వ యూనిట్ | 1-02 |
| 3వ యూనిట్ | 1-04 |
| 4వ యూనిట్ | 1-06 |
| 5వ యూనిట్ | 1-08 |
| : | : |
| : | : |
| 10వ యూనిట్ | 1-18 |
| 20వ యూనిట్ | 1-38 |
| 100వ యూనిట్ | 2-98 |
| 101వ యూనిట్ | 3-00 |
| : | : |
| : | : |
| 400వ యూనిట్ | 8-98 |
| 401వ యూనిట్ | 9-00 |
| : | : |

(పెరిగే ఒక్కొక్క యూనిట్‌కి 0-02 పైసలు చొప్పున పెంచుకుంటూ పోవాలి).

ఈ పద్ధతి బాగుంటుందా?

అయ్యా

దయచేసి 1) వ్యవసాయ మోటార్లకు న్యూట్రల్ వైర్ యివ్వండి.

2) ఈసేవా కేంద్రాలలో బిల్లు చెల్లించితే అదనపు రుసుమును ప్రజల వద్ద వసూలు చేయుట నిలపండి. ✓

3) వాణిజ్య అవసరాలకు నిర్ణయించే టారిఫ్ రెండు అంచెలలో వుంటే సరిపోతుంది.

4) నిర్ణయించే యూనిట్ల ఛార్జీలు నిండు అంకెలలో వుండుట మేలు – చిల్లర పైసలలో వుండనక్కరలేదు.

వాస్తవానికి దొంగ కరెంట్ కాల్చేవారిని అరికడితే యీ మాత్రం ఛార్జీలను కూడా వసూలు చేయనక్కరలేదు. ఎందుకంటే హైడ్రో ఎలక్ట్రిసిటీ యూనిట్ (కె.డబ్ల్యు.హెచ్.) ఉత్పత్తి వ్యయం పైసల్లో వుంటుంది. అంతేకాదు చివరకు సోలార్ ఎనర్జీ కూడా రూ. 6-00 లోపే లభిస్తుంది.

మీటర్లు మార్చి, మీటర్లపై డబ్బాలు పెట్టి తాళాలు వేసి ఏమి సాధించారు? ఉల్లిపాయలు దూరే బెజ్జాలను వదిలి ఆవాలు దూరే బెజ్జాలను మాత్రం మూసినట్లైంది. ఫీల్డ్ స్టాఫ్ బాధ్యతాయుతంగా పనిచేస్తే నష్టాల నుండి లాభాలకు మళ్ళటం కష్టం గాదు.

దూరంగా వుండే పల్లెలకు విద్యుచ్ఛక్తి యిచ్చే ఏర్పాటును ప్రైవేటు సంస్థలకు యిస్తే ఆ వూళ్లోనే జనరేటర్ ఏర్పాటు చేసి (సోలార్ అయితే మరీ మంచిది) తక్కువ ఛార్జీలతో లాభదాయకంగా నిర్వహిస్తారు.

ఒక ప్రశ్న

**ఆనాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, జంపాల పార్థసారథి గారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ వారు తీసుకున్న టెలిస్కోపిక్ విధానం ఒప్పా? తప్పా? ఒప్పైతే ఒకే పట్టికతో టెలిస్కోపిక్ విధానం అనుసరించండి. తప్పైతే వారిని ప్రశ్నించండి.**

దయచేసి అవసరమైన చర్యలు తీసుకొని ప్రజలకు మేలుచేయగలరు.

ప్రజల తరపున

**పి.యస్.ఆర్. కృష్ణప్రసాద్**

P.S.R. Krishna Prasad
17-3-2016

దీని ప్రతి క్రింది వారికి పంపటమైనది.

సెక్రటరి తెలంగాణ రాష్ట్ర విద్యుత్
నియంత్రణ మండలి
ఇ.నెం. 11-4-660, 5వ అంతస్తు,
సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాద్ – 500 004.

**రాజులు పోయినా రాచరికపు లక్షణాలు పోలేదు. ప్రస్తుతం మన మంత్రులు రాజుల వలె, ఉద్యోగులు మంత్రుల వలె ప్రవర్తిస్తున్నారు. వారు చెప్పిందే సరైన పద్ధతిగా అమలవుతున్నది. ప్రజల విన్నపాలు పెడచెవిన పెడుతున్నారు.**

ప్రారంభంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పంపిణీ వ్యక్తుల పరంగా వుండేది. దానిని జాతీయం చేసిరి. ఎ.పి.యస్.ఇ.బి. చాలా కాలము గృహ విద్యుచ్ఛక్తి యూనిట్ రూ॥ 0-5-0 అణాలు (31 పైసలు) వంతున 100 యూనిట్లు దాటితే రూ॥ 0-4-0 అణాలు (25 పైసలు) వంతున, వ్యవసాయానికి యూనిట్ రూ॥ 0-1-3 అణాకాని (8 పైసలు) వంతున యిచ్చేది. మొదటిసారి 70 దశకం ప్రారంభంలో విద్యుచ్ఛక్తి కరువు వచ్చినప్పుడు వినియోగానికి పరిమితి విధించి అదనంగా వినియోగించుకున్న వారికి సర్ చార్జి విధించిరి. క్రమేణా విద్యుచ్ఛక్తి వినియోగాన్ని తగ్గించడానికి తక్కువ కాల్చుకుంటే తక్కువ చార్జి, ఎక్కువ కాల్చుకుంటే ఎక్కువ చార్జి పద్ధతిలోకి వచ్చింది. టెలిఫోన్ బిల్లులు చేసే పద్ధతిని అనగా టెలిస్కోపిక్ పద్ధతిని అనుసరించింది.

ఏ వ్యాపారస్తుడైనా ఎక్కువ సరుకు అమ్ముడుపోవాల్నని చూస్తాడు. మన విద్యుచ్ఛక్తి బోర్డు వ్యాపార సరళిలో అభివృద్ధి చెందలేదు. అందువల్ల విద్యుచ్ఛక్తి వినియోగాన్ని పెంచడానికి బదులు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నది. పైగా మన బోర్డుకు ప్రభుత్వరంగ సంస్థలకున్న బుగ్మతలన్నీ వుండి నష్టాలపాలైంది. దీనిని అధిగమించేందుకు అడ్డదారులు వెదకింది. ఆనాడున్న కాంగ్రెసు ప్రభుత్వానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి బోర్డు దారి చూపింది. అప్పటి నుండి ఎలక్ట్రిసిటీ బిల్లులు కొత్త పద్ధతిలో రావటం మొదలైంది. టెలిస్కోపిక్ బిల్లింగ్ పద్ధతి పోయింది. 1వ యూనిట్ నుండి వినియోగించిన మొత్తం యూనిట్లకు ఒకే చార్జి వసూలు చేయడం మొదలైంది. ఈ పద్ధతి వల్ల గృహ విద్యుచ్ఛక్తి వినియోగదారులు ప్రస్తుత చార్జీల ప్రకారం 50 యూనిట్లు దాటితే రూ॥ 20-00 నుండి మొదలై 400 యూనిట్లు దాటితే రూ॥ 595-00లు ప్రతినెలా ఎక్కువ చెల్లించవలసి వస్తున్నది. ఈ తేడా ఏడాదికి రూ॥ 500 కోట్లు. A.P.S.E.B. నిఖర ఆస్తుల విలువ 1000 కోట్ల రూపాయలు. క్రింది పట్టికలను పరిశీలించండి.

కేటగిరి - 1 గృహ విద్యుచ్ఛక్తి :

| యూనిట్ చార్జి | యూనిట్లు | బిల్లు చేస్తున్న పద్ధతిలో | చేయవలసిన పద్ధతి - టెలిస్కోపిక్‌లో | తేడా |
|---|---|---|---|---|
| 1 నుండి 50<br>రూ॥ 0-80 | 50 | 40-00 | 40-00 | |
| 51 నుండి 100<br>(1-100)<br>రూ॥ 1-20 | 51<br>100 | 61-20<br>120-00 | 41-20<br>100-00 | 20-00<br>20-00 |
| 101 నుండి 200<br>(1-200)<br>1-65 | 101<br>200 | 166-65<br>330-00 | 101-65<br>265-00 | 65-00<br>65-00 |
| 201 నుండి 300<br>(1-300)<br>రూ॥ 2-10 | 201<br>300 | 422-10<br>635-00 | 267-10<br>475-00 | 155-00<br>155-00 |
| 301 నుండి 400<br>(1-400)<br>రూ॥ 2-90 | 301<br>400 | 872-90<br>1100-00 | 477-90<br>765-00 | 395-00<br>395-00 |
| 401 పైన<br>రూ॥ 3-40 | 401 | 1363-40 | 768-40 | 595-00 |

ఒక్క యూనిట్ తేడా వస్తే ఎంత తేడా వస్తుందో గమనించండి.

| | |
|---|---|
| 51వ యూ॥ | రూ॥ 21-20 |
| 101వ యూ॥ | రూ॥ 46-65 |
| 201వ యూ॥ | రూ॥ 92-10 |
| 301వ యూ॥ | రూ॥ 242-90 |
| 401వ యూ॥ | రూ॥ 203-40 |

ఇది ఏమి న్యాయం?

కేటగిరి - 2 గృహేతర (వాణిజ్య) వినియోగము :

| యూనిట్ చార్జి | యూనిట్లు | బిల్లు చేస్తున్న పద్ధతిలో | చేయవలసిన పద్ధతి - టెలిస్కోపిక్‌లో | తేడా |
|---|---|---|---|---|
| 1 నుండి 100<br>రూ॥ 2-75 | 100 | 275-00 | 275-00 | |
| 101 నుండి 200<br>(1-200)<br>రూ॥ 4-25 | 101<br>200 | 429-25<br>850-00 | 279-25<br>700-00 | 150-00<br>150-00 |
| 201 పైన<br>రూ॥ 4-95 | 201 | 994-95 | 704-95 | 290-00 |

గృహేతర వినియోగదారులు 100 యూనిట్లు దాటితే నెలకు 150-00 రూ॥లు, 201 యూనిట్లు దాటితే 290-00 రూ॥లు అదనంగా చెల్లిస్తున్నారు.

ఈ పద్ధతి సరైనది కాదు. పాత పద్ధతిలోనే బిల్లులు చేయాలి అని ప్రజలు విన్నవించుకున్నా, పత్రికలు, టి.వి.లు గోల చేసినా ఎలక్ట్రిసిటీ బోర్డు గాని తెలుగుదేశం ప్రభుత్వం గాని మార్చటానికి ఇష్టపడలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మెన్ పార్థసారధి గారు చాలాసార్లు పద్ధతి మారుస్తామని వాగ్దానాలతోనే సరిపెట్టారు. అసెంబ్లీలో చర్చకు తెచ్చిన విద్యాసాగర్‌రావు గారు కూడా ఏమీ చేయలేకపోయారు. పార్టీలేవీ పట్టించుకోవడం లేదు. ప్రజల ఇక్కట్లు తీరలేదు.

ఒక వ్యాపారవేత్త 0-50పైॻకు ఒక వస్తువు తయారుచేసి వినియోగదారునికి 1-00రూॻకు అమ్మ గలిగితే తయారు చేసిన వారికి సంబంధిత మధ్య వ్యాపారులకు లాభాలు దండిగా వస్తాయి. మన విద్యుచ్ఛక్తి బోర్డు లెక్క ప్రకారం హైడ్రా ఎలక్ట్రిసిటీ యూనిట్ 0-26 పైॻకు, థర్మల్ ఎలక్ట్రిసిటి యూనిట్‌కు 1-60పైॻకు లభిస్తున్నదని చెబుతున్నది. మరి యూనిట్ అమ్మకపు ధర ఎంత ఉండాలి.

మీటర్ ప్రక్కన ఉండే కార్డు పైన వినియోగించిన యూనిట్లతో పాటు చార్జి కూడా నమోదు చేయడాన్ని స్పాట్ బిల్లింగ్ అంటారు. ఈ కార్డు తీసుకొని వెళ్ళి బిల్లు కడితే సరిపోతుంది. బిల్లులు చేసే యంత్రాంగం అక్కర లేదు. విద్యుత్ బోర్డుకు కోట్లాది రూపాయలు ఆదా అవుతుంది. ఈ పద్ధతి చాలా రాష్ట్రాలలో అమలులో ఉంది. స్పాట్ బిల్లింగ్ కమిటి రిపోర్టు మన బోర్డు వద్ద సంవత్సరాల తరబడి పడి ఉన్నది. అమలు యెప్పుడు? తప్పుడు బిల్లుల నుండి రక్షణ స్పాట్ బిల్లింగ్. 2 స్లాబులలో బిల్లులు చేస్తేసరి. ఒకటి ఎలక్ట్రిసిటి బోర్డు నిర్ణయించిన చార్జితో. రెండవది సబ్సిడీతో. సబ్సిడీ మొత్తాన్ని ప్రభుత్వం బోర్డుకు చెల్లించాలి. అప్పుడు ఒక వ్యాపార సంస్థగా బోర్డు నిరంతరాయంగా ప్రజలకు విద్యుచ్ఛక్తి ఇవ్వగులుగుతుంది.

డిస్ కనెక్షన్‌లో వున్న గృహ లేదా వ్యవసాయ సర్వీసుకు రీకనెక్షన్‌కు పెద్ద మొత్తం మినిమమ్ చార్జిగా చెల్లించలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మార్గాంతరము చూపండి.

వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి 9 గంటలు కాకుండా మీటర్లు పెట్టి చార్జి చేస్తూ 24 గంటలు ఇస్తే రైతులు సంతోషిస్తారు. సబ్సిడీలు ఇవ్వడంలో పోటీపడి ఆర్థికంగా చతికిలబడి విద్యుచ్ఛక్తి ఇవ్వలేకపోతే పాట్లుపడేది రైతే కదా!

ప్రజలు నాన్ టెలిస్కోప్ బిల్లులకు విరుగుడు కనిపెట్టారు. 2 లేదా యింకా ఎక్కువ మీటర్లు వాడుతున్నారు. తాడెక్కేవాడుంటే తలదన్నే వాడుంటాడు. మెయిన్ లైన్ 440 K.V.కి మార్చితే ట్రాన్స్‌మిషన్ నష్టాలు తగ్గుతాయి.

ఇప్పటికే మినిమం చార్జీలు డెవలప్‌మెంటు ఆఫ్ లోడ్ పేర పెద్ద మొత్తాలు వసూలు చేయుటయే గాక కేంద్రానికి చెల్లించాల్సిన యూనిట్‌కు 6 పైసల టాక్సు తాము చెల్లించకుండా ప్రజల వద్ద వసూలు చేస్తున్నారు. (ఇంకా చాలదనుకుంటే బోర్డు వారు 2 నెలలకు బిల్లులు ఇస్తున్నారు కనుక రెండునెలల కాలాన్ని యూనిట్‌గా తీసుకుంటే ఏడాదికి రూॻ 500 కోట్లకు బదులు రూॻ 1000 కోట్లు అదనపు రాబడి వస్తుంది.)

బోర్డు బిల్లులు చేస్తున్న పద్ధతి మిగతా ప్రభుత్వ శాఖలు అనుసరిస్తే ప్రజలే గాదు, ప్రభువులు కూడా అస్తులమ్మి పన్నులు గట్టవలసి వస్తుంది. "పేయింగ్ కెపాసిటీని బట్టి బిల్లులు" అనే కొత్త నినాదం వినిపిస్తున్నది. ఇది ఏ ....యిజం లోని దోపిడీ విధానము?

ఒక వ్యాపారవేత్తగా సరళమైన చార్జీలతో నిరాటంకంగా విద్యుచ్ఛక్తి యిచ్చి విద్యుచ్ఛక్తి బోర్డు మన్నుతుందా? లేక వ్యక్తి స్వామ్యంలోకి పోతుందా?

1. టెలిస్కోపిక్ విధానంలో బిల్లులు చేయాలి.
2. స్పాట్ బిల్లింగ్ చేయాలి.

విద్యుచ్ఛక్తి చార్జీలు పెంచబోతున్నారు. ప్రజల సలహాలను కోరుతున్నారు. కనుక మీ విన్నపాలను వ్యక్తిగతంగా మహాజరురూపంలో (ఎక్కువ మంది సంతకాలతో) గాని యీ క్రింది వారికి పంపండి.

చైర్మెన్, స్టేట్ ఎలక్ట్రిసిటీ టేరిఫ్ రెగ్యులేటరీ కమీషన్, బుద్ధ భవన్, ట్యాంక్‌బండ్, హైదరాబాద్.

బోర్డు ప్రజల విన్నపాలను మన్నిస్తే సరి. లేకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ముందు మీ వద్దకు రానున్న నాయకులను నిగ్గదీసి అడగండి.

**ఉచిత విద్యుత్ అక్కరలేదు. నిరాటంకంగా తగిన చార్జీతో విద్యుచ్ఛక్తి యివ్వండి చాలు!**

కొత్తగూడెం
ది. 13-12-1999

ప్రజల తరుపున
**P.S.R. కృష్ణప్రసాద్**

Sri Durga Offset Printers, Kgm. Ph. 43218

5.00 भारत INDIA
LAL BAHADUR SHASTRI लाल बहादुर शास्त्री

SARDAR VALLABH BHAI PATEL 5.00
सरदार वल्लभ भाई पटेल भारत INDIA

To

The Secretary. T.S.E.R.C.
11-4-660. 5th Floor
Singareni Bhavan Red Hills
HYDERABAD

पिन PIN | 5 | 0 | 0 | 0 | 0 | 4 |

(इस लाइन के नीचे न तो लिखें और न ही मुद्रित करें Do not write or print below this line)

प्र.मु.,हैद./ S.P.P.,HYD. - 2016